News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :68 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..!

మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ కు ర్యాలీగా

వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

మద్దతు తెలిపిన వామపక్షాలు

**ఖమ్మంసీకే న్యూస్ :** కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ( ఆర్ ఆర్ ఆర్ )నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది. కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో, బైకులతో ప్రదర్శన..నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,

వివరాలు 2లో..



# బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి కేసీఆర్ మద్దతిస్తున్నారు

చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ

కారు తుప్పుపట్టి పోయినందుకే కేసీఆర్ బస్సు వేసుకొని యాత్ర చేస్తున్నారని ఎద్దేవా

కేసీఆర్ పదేళ్లు ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదని విమర్శ

**సీకే న్యూస్ హైదరాబాద్ :** తన బిడ్డకు బెయిల్ రావడం కోసం కేసీఆర్ బీజేపీకి మద్దతిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన రాజేంద్రనగర్‌లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేవెళ్లలో బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను బరిలోకి దింపినప్పటికీ వెనుక నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. కారు తుప్పుపట్టి పోయినందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పుడు బస్సు యాత్ర అంటూ తిరుగుతున్నాడని

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ వాళ్ల టైమ్ బాగాలేక నేను హోంమంత్రిని అయితే అందర్నీ జైల్లో వేస్తా

- దేవుడా దేవుడా.. రాజగోపాల్ రెడ్డి హోంమంత్రి కావొద్దని బీఆర్ఎస్ వాళ్లు కోరుకుంటున్నారన్న కోమటిరెడ్డి
- నేనేం కావాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న మునుగోడు ఎమ్మెల్యే
- లక్షల కోట్లు దోచుకున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపు
- పంచపాండవుల్లా ఐదుగురం ఉన్నాం... పేదలకు అండగా ఉంటామని వ్యాఖ్య

వివరాలు 2లో..





# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..!

- మొదటి పేజి తరువాయి

రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు

ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిడ్డ బెయిల్ కోసం బీజేపీకి కేసీఆర్ మద్దతిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఎద్దేవా చేశారు. గత ఏడాది డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కారును షెడ్డుకు పంపించారని ఎద్దేవా చేశారు. షెడ్డుకు పోయిన కారు తుప్పుపట్టిందని... ఇక అది బయటకు రాదన్నారు.

కేసీఆర్ దాదాపు పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాడని, కానీ ఏనాడూ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదన్నారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీలో కూర్చొని తనకు ఇష్టం వచ్చింది మాట్లాడారని విమర్శించారు. అసలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల్లో కేసీఆర్‌ను నమ్మేవారు ఉన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో నరేంద్ర మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని... కానీ ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదని విమర్శించారు.

## మా మేనిఫెస్టోను చదవండి

ప్రధాని నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ లేఖ రాశారు. సంపద పునఃపంపిణీ, మంగళసూత్రం, వారసత్వ పన్నుపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ, బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ప్రధాని మోదీ ఈ పదాలను ఉపయోగించి కాంగ్రెస్‌కు చురకలు అంటిస్తున్నారు. ఈ నేపథ్యంలో చప్పట్లకు మోసపోవద్దని ఖర్గే... మోదీకి లేఖ రాశారు.

"ఇటీవల మీ సభలలో మీ భాష విని నేనేమీ ఆశ్చర్యపోలేదు. కానీ మీ సొంత వ్యక్తులు కొట్టే చప్పట్లను చూసి మాత్రం మోసపోవద్దు" అంటూ మోదీని హెచ్చరించారు. మీ మాటలతో నిరాశకు గురైన కోట్లాదిమంది ప్రజల అభిప్రాయాలను మీ దరి చేరనివ్వడం లేదని విమర్శించారు. మా మేనిఫెస్టోలో చేర్చని అంశాల గురించి మీ సలహాదారులు మీకు తప్పుడు సమాచారం ఇస్తున్నారంటూ పేర్కొన్నారు. మా న్యాయపత్రాన్ని వివరించేందుకు మీతో వ్యక్తిగత భేటీకి తాను సిద్ధమేనని... అందుకు సంతోషిస్తానని పేర్కొన్నారు.

అప్పుడు కానీ దేశ ప్రధానిగా మీరు తప్పుడు ప్రకటనలు చేయరని నేను భావిస్తున్నానని ఖర్గే పేర్కొన్నారు. మీ సూట్ బూట్ సర్కార్ కార్పోరేట్ రంగంలోని వ్యక్తుల కోసమే పని చేస్తోందని విమర్శించారు. వారి పన్నులను తగ్గించారని... వారు రిఫండ్స్ పొందుతున్నారన్నారు. మరోవైపు ఉద్యోగులు అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తున్నారన్నారు. పేదలు చివరకు ఉప్పుపై కూడా జీఎస్టీ చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేం పేద, ధనిక వర్గాల గురించి మాట్లాడుతుంటే మీరేమో హిందూ, ముస్లిం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

మీరు మంగళసూత్రం గురించి మాట్లాడుతున్నారని... కానీ మణిపూర్‌లో మహిళలపై ఆకృత్యాలకు కారణమెవరు? అని ప్రశ్నించారు. ఓ వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారి భార్యాపిల్లలను ఎలా రక్షించాలి? అన్నది మా మేనిఫెస్టో చదివితే తెలుస్తుందన్నారు.

# ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం

- మొదటి పేజి తరువాయి

'నేను మంత్రిని అయితే బీఆర్ఎస్ వాళ్లంతా జైలుకు పోతారు. రోజూ బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారంట... దేవుడా దేవుడా... రాజగోపాల్ రెడ్డి హెూంమంత్రి కావొద్దు అని కోరుకుంటున్నారట... ఒకవేళ వారి టైమ్ బాగాలేక నేను హెూంమంత్రిని వెల్లడించారు. తెలంగాణలో బీజేపీ 12 స్థానాలు, దేశంలో 400 పైచిలుకు సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిసకు భయపడి సెప్టెంబరు 17న విమోచన దినోత్సవం కూడా జరపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికీ భయపడకుండా బీజేపీ విమోచన దినోత్సవాన్ని జరుపుతోందని గుర్తుచేశారు. మెదక్‌లో రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. దేశంలో క్లిష్టమైన అనేక సమస్యలను పరిష్కరించామని అమిత్ షా చెప్పారు. అయోధ్య కేసును గెలిచి, భవ్యమైన రామాలయాన్ని నిర్మించామని తెలిపారు. అయోధ్యలో రామమందిరం కట్టవద్దనే ఆలోచన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఉండేదని ఆరోపించారు. ఇక ఆర్టికల్ 370ని రద్దు చేసి కశ్మీర్ అంశానికి శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత బీజేపీకే దక్కుతుందని వెల్లడించారు.

కాగా, మధ్యాహ్నం 12 గంటలకు సభకు రావాల్సిన షా.. 1.56 గంటలకు వేదికపైకి వచ్చారు. కేవలం 8 నిమిషాల పాటు మాట్లాడి ముగించారు. అమిత్ షా ప్రసంగిస్తుండగా సభ మధ్యలో నుంచి ఒక్కసారిగా నిరసన గళాలు వినిపించడంతో రసాభాసగా మారింది. తమ డబ్బులు చెల్లించాలంటూ కొంతమంది 'సహారా' బాధితులు నినాదాలు చేశారు. పోలీసులు వారించినా ఆగలేదు.

**ప్రపంచం మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తోంది..**

ప్రపంచం మొత్తం మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తోందని, మోదీ మూడోసారి ప్రధాని అయ్యే విధంగా అందరూ మద్దతివ్వాలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి కోరారు. గురువారం నిజామాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనంతా అవినీతి, అక్రమాలేనని దేశ రక్షణను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను దోచుకునే పార్టీలని ఆరోపించారు. ఇండియా కూటమికి విదేశాల నుంచి కూడా ఫండింగ్ వస్తోందని ఆరోపించారు. ఇందూరులో ప్రధాని మోదీని చూసి అర్వింద్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అర్వింద్‌ను గెలిపిస్తే పసుపు బోర్డును పూర్తిస్థాయిలో పని చేయిస్తారని చెప్పారు. మూడోసారి అధికారంలోకి రాగానే నిజాంషుగర్ ఫ్యాక్టరీపై కూడా నిర్ణయం తీసుకుంటామని ధామి తెలిపారు.

**చేసింది బీజేపీ.. చెప్పుకునేది బీఆర్ఎస్: రఘునందన్**

సిద్దిపేటకు రైలు తేవడం నుంచి ఎన్నో అభివృద్ధి పనులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సాకారం చేస్తే.. బీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో వేసుకుంటున్నారని మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ మండిపడ్డారు. చేసింది తామైతే.. చెప్పుకునేది హరీశ్‌రావు అని ఆరోపించారు. ఎన్నికలు పూర్తయిన వెంటనే బాలరాముడి దర్శనానికి సిద్దిపేట నుంచి అయోధ్యకు రైలు సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు. ఎంతోమంది రైతులను ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. ఇక నాలుగు పార్టీలు మారిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## బీఆర్ఎస్ వాళ్ల టైమ్ బాగాలేక నేను హెూంమంత్రిని అయితే అందర్నీ జైల్లో వేస్తా

- మొదటి పేజి తరువాయి

అయితే బీఆర్ఎస్ వాళ్లు ఒక్కరు కూడా బయట ఉండరు... ఒక్కొక్కరిని చూసి బొక్కలో వేస్తా... నేను ఏం కావాలనేది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. కానీ మనం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా అధిష్ఠానం టిక్కెట్ ఇచ్చిన కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాల్సి ఉంది'అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

గురువారం ఆయన తుంగతుర్తిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారాన్ని అడ్డుపెట్టుకొని... తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్లు దోచుకొని... రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వారి అవినీతిని బయటకు తీసి జైలుకు పంపించాలని... తిన్న సొమ్మును కక్కించాలన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందే అన్నారు. వారి వద్ద నుండి డబ్బులను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాల్సిన అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి లోక్ సభ స్థానం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మందుల శామ్యూల్, నేను, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి... ఇలా పంచపాండవుల్లా ఐదుగురం ఉన్నామని... మీకు అండగా ఉంటామన్నారు. పేదలకు, రైతులకు అండగా ఉంటామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

చామల కిరణ్‌కు ఓటేస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటేస్తున్నట్లే అన్నారు. నేను నా భార్యకు టిక్కెట్ అడగలేదని... పార్టీ అధిష్ఠానం ఎవరికి టిక్కెట్ ఇస్తే వారి గెలుపుకు కృషి చేస్తానని ముందే చెప్పానన్నారు.

## చంద్రబాబు ట్వీట్ పై ఘాటుగా స్పందించిన సజ్జల

ఇవాళ పులివెందులలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలను టీడీపీ అధినేత చంద్రబాబు తప్పుబట్టిన సంగతి తెలిసిందే. తోడబుట్టిన చెల్లెలి పుట్టుకపైనా... మహాలక్ష్మిగా భావించే ఇంటి ఆడబిడ్డ కట్టుకున్న చీరపైనా విమర్శలు చేసేవాడు ఒక ముఖ్యమంత్రా? ఎంత నీచం... ఇది వికృత మనస్తత్వం కాదా? అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. జగన్ రాజకీయ వారసత్వం గురించి మాట్లాడితే... చెల్లెలి పుట్టుక గురించి మాట్లాడారంటూ వక్రీకరించిన మీ వికృత ఆలోచనలు చూస్తే మీరు ఎంతగా దిగజారిపోయారో అర్థమవుతోంది అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. మీరు పెట్టిన ట్వీట్ చూస్తే... చివరకు పశువులు కూడా అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోయారని స్పష్టమవుతోంది అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## దేశంలో మతపరమైన రిజర్వేషన్లు తీసుకురావాలని కాంగ్రెస్ చూస్తోంది

- మొదటి పేజి తరువాయి

మేనిఫెస్టోలో రిఫరెన్స్ చూపించడమే ఇందుకు నిదర్శనమన్నారు. యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ (యూపీఏ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో దేశంలోని ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులను సచార్ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందని చెప్పారు. హిందువులు, ఇతర వెనుకబడిన కులాల కంటే కూడా దేశంలో ముస్లింలు బాగా వెనుకబడి ఉన్నట్లు, వారిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సచార్ కమిటీ నివేదికలో పేర్కొందని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. తాజాగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కూడా సచార్ కమిటీ నివేదికతో ప్రభావితమై తయారు చేసినట్లుగా ఉందని రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సెక్షన్ 3, 6 మైనార్టీ వర్గాల గురించే ప్రత్యేకంగా కేటాయించినట్లు రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో మైనార్టీ వర్గాలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

సెక్షన్ 6లో అయితే మైనారిటీ వర్గాలు విద్య, వైద్యం, ఉద్యోగాల్లో వారి మత వాటాను పొందుతారని కాంగ్రెస్ హామినిస్తున్నట్లుందని, దీని ప్రకారం దొడ్డిదారి ద్వారా అన్ని వ్యవస్థల్లోనూ, త్రివిధ దళాల్లోనూ మతపరమైన రిజర్వేషన్లు ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లు అని కాంగ్రెస్ పార్టీ ఎక్కడా పేర్కొనకుండా తెలివిగా మేనిఫెస్టోను తయారు చేసిందన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేస్తామని, ఇండియన్ ఆర్మీలో పాత రిక్రూట్ మెంట్ విధానాన్ని తిరిగి తీసుకొస్తామని ఆ పార్టీ చెప్పిందని రాజ్ నాథ్ సింగ్ గుర్తు చేశారు.

## మరో విజయయాత్రకు సిద్ధమవుతున్న వైసీపీ

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే సిద్ధం పేరిట భారీ బహిరంగ సభలు, మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రను ముగించిన వైసీపీ తాజాగా మరో విజయ యాత్ర చేయాలని భావిస్తోంది. ఈ నెల 27 లేదా 28 తేదీల్లో సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వైసీపీ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వైసీపీ నేతలు చెప్పారు.

రానున్న 15 రోజుల్లో 45 నియోజకవర్గాల్లో సీఎం జగన్ ఎన్నికల ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతీ రోజూ రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రల వారీగా ఒక్కోసభ ఉంటుందని వారు వెల్లడించారు. ఈ సభల్లోనే 2024 వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను కూడా విడుదల చేస్తారని ఆ పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

## ఏపీ, తెలంగాణాలో ముగిసిన నామినేషన్ల పర్వం..

- మొదటి పేజి తరువాయి

నామినేషన్ల పరిశీలన, ఈ నెల 29వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఇప్పటివరకూ నామినేషన్ ర్యాలీలతో తమ బలాన్ని ప్రదర్శించిన నేతలు ఇకపై ఓటర్లను ప్రసన్నం చేసుకుమనే చర్యలు ముమ్మరం చేయనున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జరగబోయే ఈ హెూరాహెూరీ పోరు ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.

## నేను కూడా ముఖ్యమంత్రిగా చేశాను... కానీ ఇంత దరిద్రమైన పాలన ఎప్పుడూ చూడలేదు

అన్నమయ్య జిల్లా రాజంపేట లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇవాళ తనకోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇవాళ సభకు హాజరైన జనాన్ని చూస్తుంటే రాజంపేట ఎలక్షన్ అయిపోయినట్టే ఉందని తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు, తాను చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఇలా ఒకే వేదికపైకి రావడం ఇదే ప్రథమం అని కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. "చంద్రబాబు, మా నాన్న గారు రాజకీయాల్లో సమకాలికులు. పవన్ కల్యాణ్ అన్నయ్య చిరంజీవి, నేను గతంలో అనేక సభల్లో కలిసి పాల్గొన్నాం. ఇవాళ పవన్ కల్యాణ్ తోనూ వేదిక పంచుకోవడం ఆనందం కలిగిస్తోంది. ఈ సభకు హాజరైన జనాల్లో ఉత్సాహం కనిపిస్తోంది. అదే ఊపును మే 13న జరిగే పోలింగ్ వరకు కొనసాగించాల్సిన అవసరం ఉంది. కేంద్రంలో మోదీ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో చంద్రబాబు గారి నాయకత్వంలో ప్రభుత్వాలు రావాల్సిన అవసరం ఉంది.

నేను కూడా ముఖ్యమంత్రిగా పనిచేశాను... పరిపాలన తెలిసినవాడిని. కానీ ఇంత దరిద్రమైన పరిపాలన నా జీవితంలో చూడలేదు. ఇక్కడ తండ్రీకొడుకులు ఉన్నారు... ఒకరు మంత్రి, ఒకరు ఎంపీ. మూమూలుగా ప్రజాప్రతినిధులు ప్రజలకు మేలు చేయాలి. కానీ వీళ్ల నిర్వాకం వల్లే అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయింది.

పించ ప్రాజెక్టు వద్ద ఇసుక దోపిడీ చేశారు. పించ ప్రాజెక్టు వద్ద మరమ్మతులు చేయకపోవడం వల్లే అన్నమయ్య డ్యాంపై ఆ ప్రభావం పడి కొట్టుకుపోయింది. 39 మంది మరణించారు. 2 వేలకు పైగా మూగజీవాలు ప్రాణాలు విడిచాయి. కానీ ప్రభుత్వం నుంచి ఇంతవరకు నష్ట పరిహారం అందలేదు.

పేదల పట్ల ఇంత వ్యతిరేకత ఉన్న ప్రభుత్వం అవసరమా అనేది ప్రజలు ఆలోచించుకోవాలి. యువకులు ఇంతమంది ఉన్నారు... ఉద్యోగాలు ఏమయ్యాయి? డీఎస్సీ పెడుతున్నారా? అనేది ఒక్కసారి ఆలోచించాలి. ఈ ప్రభుత్వం ఓ మాఫియాగా తయారైంది" అంటూ కిరణ్ కుమార్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.

# వైద్యం వికటించి బాలింత మృతి... కుటుంబ సభ్యుల ఆరోపణ




**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో వైద్యం వికటించడంతో బాలింత మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవం కోసం వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిందనీ బంధువులు ఆరోపిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం టాక్య తండా గ్రామానికి చెందిన బానోత్ చంద్ర(27) మొదటి కాన్పు ప్రసవం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాత శిశు కేంద్ర ఆస్పత్రిలో బుధవారం ఉదయం చేరింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి సుమారు 11 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. ప్రసవం అనంతరం బాలింతకు రక్తస్రావం ఆగకపోవడంతో ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. అప్పటికే రక్త స్రావం అధికంగా జరగడంతో కార్డియాక్ అరెస్టు అయి గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో చంద్ర మృతి చెందిందని వైద్యులు తెలుపుతున్నారు. బంధువులు మాత్రం ఇది వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. అయితే మాత శిశు కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్లకు సొంత ప్రైవేట్ ఆసుపత్రిలు ఉండడంతో ఇక్కడ వైద్యంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ దృష్టి తమ సొంత ఆసుపత్రులపైన కేటాయించడంతో ఇక్కడి రోగులకు సరైన వైద్యం అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే ఎంసిహెచ్ ఆసుపత్రిలో వరుస బాలింత మరణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.బాలింత మృతి...

జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ఆసుపత్రిలో వైద్యం వికటించడంతో బాలింత మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రసవం కోసం వచ్చిన మహిళ ప్రాణాలు కోల్పోయిందనీ బంధువులు ఆరోపిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం టాక్య తండా గ్రామానికి చెందిన బానోత్ చంద్ర(27) మొదటి కాన్పు ప్రసవం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాత శిశు కేంద్ర ఆస్పత్రిలో బుధవారం ఉదయం చేరింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి సుమారు 11 గంటలకు సాధారణ ప్రసవం చేశారు. ప్రసవం అనంతరం బాలింతకు రక్తస్రావం ఆగకపోవడంతో ఆపరేషన్ చేసి గర్భసంచిని తొలగించారు. అప్పటికే రక్త స్రావం అధికంగా జరగడంతో కార్డియాక్ అరెస్టు అయి గురువారం ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో చంద్ర మృతి చెందిందని వైద్యులు తెలుపుతున్నారు. బంధువులు మాత్రం ఇది వైద్యుల నిర్లక్ష్యమేనని ఆరోపిస్తున్నారు. అయితే మాత శిశు కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్లకు సొంత ప్రైవేట్ ఆసుపత్రిలు ఉండడంతో ఇక్కడ వైద్యంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎక్కువ దృష్టి తమ సొంత ఆసుపత్రులపైన కేటాయించడంతో ఇక్కడి రోగులకు సరైన వైద్యం అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే ఎంసిహెచ్ ఆసుపత్రిలో వరుస బాలింత మరణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి



● జూలూరుపాడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాలు

**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంబాదావత్ హాథిరామ్ నాయక్:** వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘు రాం రెడ్డి %ుూ% కార్యాలయంలో ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తారు ఈ కార్యక్రమానికి ముఖ్యులు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి . ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , లివైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్అదెనుసారంగా మరియు

కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మరియు జూలూరుపాడు మండలం సొసైటీ (%ూజూ%)చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సూచనల మేరకు, ఈ కార్యక్రమానికి జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైనారు, లివెంగన్నపాలెం %వీూజ% దుద్దుకూరి మధుసూదన్ రావు కాంగ్రెస్ పార్టీ మండల

అధ్యక్షుడు మాలోత్

మంగీలాల్, నాయక్ వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, ఎల్లంకి పుల్లయ్య, నున్న కృష్ణయ్య , పురస్తాపురపు శ్రీను, సాయిల కృష్ణయ్య, ధర్మ ,చింత జగన్నాథం, రమేష్, కంచర్ల హరీష్ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, ఎల్లంకి నరేష్ , చలమల నరసింహారావు, అల్లాడి లింగారావు, ఎండపల్లి చిట్టిబాబు, అల్లాడి పెద్ద నరసింహారావు, గాదె కృష్ణయ్య, ఎలమంచి కామేశ్వరరావు, గోగుల వెంకట, గాదె సురేష్,ఎలమంది నాగరాజు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, గుగులోతు బాలాజీ, ఉశకల వెంకటేశ్వర్లు, కుమ్మిని రాంబాబు, గుంటక నరసింహారావు, ధరావత్ తిరుపతిరావు ,మిరియాల కిరణ్ కుమార్, గోలి సిలువరాజు, నల్లమోతు నరేష్ ,పత్తిపాటి మోహన్, మల్కం వీరభద్రం, వాంకుడోత్ కిషన్, కోర్ర రవి చందర్, పోతురాజు రాములు, వేర్పుల రమేష్, మంద దేవేందర్, తొగర నాగరాజు,మంద సురేష్, అనగంటి లక్ష్మి, జ్యోతి,తదితరులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామ రెడ్డి నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.

**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**గురువారము ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామ రెడ్డి నామినేషన్ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసన సభ్యులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొనడం జరిగింది.



# తోట పుష్పమ్మ భౌతిగాయాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించిన జూలూరుపాడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సి కే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావతహాథిరాం నాయక్:**వైరా నియోజవర్గం జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం గ్రామంలో తోట పుష్పమ్మ అనారోగ్య కారణం చేత స్వర్గస్తులైనారు ఇట్టి విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతిక కాయానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లివెంగన్నపాలెం %వీూజ% దుద్దుకురి మధుసూదన్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్, నాయక్ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,ఎల్లంకి చిన్న నాగేశ్వరావు,పోతురాజు నాగరాజు, ఎల్లంకి పుల్లయ్య, నున్న కృష్ణయ్య, సాయిల కృష్ణయ్య, గూగులోతు బాలాజీ, రమేషు, పత్తిపాటి మోహన్,పురస్తాపురపు శ్రీను, మిరియాల కిరణ్ కుమార్, పోతురాజు రాములు, గొలి సిలువరాజు, మంద సురేష్ ,గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**సత్తుపల్లి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ , ఆల్ పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సత్తుపల్లి వారు లయన్స్ క్లబ్ మరియు స్థానిక వ్యాపారవేత్తలు నాగుబండి బ్రదర్స్ వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారులు సహకారంతో ఆల్ %జూవఅంప్రఱశీఅం% పెన్షనర్స్ సంఘ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్. గౌరవ అధ్యక్షులు శొంటి నారాయణ మరియు నాగుబంది బ్రదర్స్ తో ప్రారంభించారు .



ఈ కార్యక్రమములో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే . వైకుంఠ రావు , సంఘ ట్రెజరర్ ఎమ్ ఎస్ ఆర్ శర్మ, ఉపాధ్యక్షులు జీ వి ఎన్ . సాయి సంఘ్ పెద్దలు దుస్సా వెంకటేశ్వర్లు , లయన్స్ క్లబ్ బాధ్యులు పెనుగొండ రమేష్ సభ్యులు జి , వీరభద్రరావు పాల్గొన్నారు .

# వేసవి కాలం ముందు- జాగ్రతల అవగాహన సదస్సు.



కిష్టారం ఓ సి ఆధ్వర్యంలో.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**సత్తుపల్లి మండల పరిధి లోని కిష్టారం ఓ సి పీ సైట్ ఆఫీసు నందు గురువారము పెరుగుతున్న వేసవి తీవ్రత లో తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలను ఉద్దేశించి "వేసవి కాలం ముందు-జాగ్రతల అవగాహన సదస్సు" ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో సింగరేణి డిస్పెన్సరీ డాక్టర్ శిరీష హాజరై కిష్టారం ఓ సీ పి ఉద్యోగులకు ఎండ తీవ్రత నుంచి తమను తాము కాపాడుకోవడానికి తెసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, చిట్కాలు చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేనేజర్ సురేష్ , షిఫ్ట్ ఇన్చార్జి అవినాష్ , ఏఐటియూసి అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ భరణి , ఐ ఎన్ టి యు సి అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ రామ్ సాగర్ , సంక్షేమ అధికారి విజయ సందీప్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోటమండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామం లో 250కుటుంబాల YCP వారు TDP లో చేరిక.

**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (25-04-2024)**ప్రజాగళం యాత్ర- సూపర్ 6 పథకాలు ప్రచారంలో భాగంగా. కోట మండల పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తం రెడ్డి సూచనల మేరకు నెల్లూరుపల్లి కొత్తపాలెం పంచాయతీ నందు స్థానిక నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఎస్.కె కరీముల్లా తో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అసమర్ధత పాలన గురించి తెలుపుతూ, అధికారంలోకి వస్తే ఉమ్మడి కూటమి అందించబోయే సూపర్ -6 పథకాలు గురించి తెలుపుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న. మాజీ శాసన సభ్యులు %ూ% నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ప్రచారంలో అగ్రహారం నందు నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ రాయపు కోటేశ్వరరావు ని మరియు 250కుటుంబాల %జూ% వారిని %ఱజూ% లోకి ఆహ్వానించారు.నాగేశ్వరరావు, వెంకటరమణ, చాన్ బాషా, చంద్రశేఖర్, రమణయ్య, సందీప్, కిషోర్, కోటయ్య, శంకర్, భాస్కర్,సుమన్



తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. స్థానిక నాయకులు సోమి శెట్టి శ్రీనివాసులరెడ్డి, దేశిరెడ్డి రమణారెడ్డి,ఎంపీటీసీ నారాయన తదితరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కొక్కుపాడు భాస్కర్ రెడ్డి,పుచ్చలపల్లి కోటరెడ్డి,జలీల్ అహ్మద్,దసరదరామిరెడ్డి,తూపిలి రాధాకృష్ణా రెడ్డి,మారాంరెడ్డి శ్రీధర్ రెడ్డి ,తీగల సురేష్ బాబు,మద్రి పోలయ్య, వెంకటకృష్ణరెడ్డి,మధు యాదవ్, బాల సుబ్రహ్మణయం,మస్తాన్ బాషా,బాలయ్య,రఘునాథరెడ్డి,మద్రి అనిల్,చాపల శ్రీనివాసులు వేణు,,దారా సురేష్,,శ్రీహరి,గూడూరు కిరణ్, రామయ్య,మురళి,మొగలిగుంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిల్లా పై బీజేపీ జెండా ఎగరటం ఖాయం.

**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.**

వలిగొండ మండలం మహిళా మోర్చా . కార్యదర్శి బోలుగుల భాగ్య. అరూరు గ్రామం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ మండలం మహిళా మోర్చా కార్యదర్శి బొలుగుల భాగ్య. మాట్లాడుతూ మీడియాతో. భోనగిరి ఖిల్లా పై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బుర్ర నర్సయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తున్నారని. దేశ ప్రజలు బిజెపి మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని. భారతదేశం సురక్షితంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వమే కేంద్రంలో ఉండాలని దేశ ప్రజలు భావిస్తున్నారు అని మాట్లాడినారు..



# నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కరపత్రాలను ఆవిష్కరించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళి ధర్



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (25-04-2024)**గూడూరు పట్టణం సనత్ నగర్ వైసీపీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ అభ్యర్థి మేరిగ మురళీధర్ చేతులమీదుగా వైసీపీకి మద్దతుగా నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చంద్రబాబు, మందా కృష్ణయ్యలు 30 ఏళ్లుగా మాదిగలకు అన్యాయం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్పీఎస్ నాయకులు పరిశపోగు శ్రీనివాసులు, ఆదూరు రత్నం, పల్లాల శ్రీనివాసులు, వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, ఎన్ఎంఆర్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పోతేపల్లి రమణరావు మాదిగ, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఆదూరు దామోదర్ మాదిగ, మన ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు మాదిగ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పల్లాల సునీత మాదిగ, గుంటక శ్యామ్ మాదిగ, తేజ, వెంకటేష్, రాజు, తంబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

● కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ కొల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** ఇంటర్ ఫలితాలలో ఘన విజయం సాధించిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన కట్ట శ్రీనివాస్ ముదిరాజ్. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రతి ఒక్కరి ప్రోత్సహించాలని, ఇలాగే పై తరగతులలో కూడా మంచి మార్కులు తెచ్చుకొని మీ గ్రామానికి నియోజకవర్గానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అతను తెలియజేశారు

అదే విధంగా ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడొద్దు రాబోవు పరీక్షల్లో మరింత మెరుగ్గా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని వారికి సూచించారు మార్కులు తక్కువగా వచ్చాయి ఫెలయ్యారు అంటూ తల్లిదండ్రులు పిల్లలను ఇబ్బందులకు గురి చేయొద్దని వారు సూచించారు విద్యార్థుల భవిష్యతే దేశ భవిష్యత్తు అని ఆయన తెలియజేశారు కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారిని ప్రోత్సహించే విధంగా వారితో కలిసి ఉండాలని ఆయన తెలిపారు ఇప్పుడు కాకపోయినా మరోసారి మరో రకంగా వారు మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన తల్లిదండ్రులను కోరారు నేటి బాల బాలికలే రేపటి పౌరులు, అనే విధంగా తల్లిదండ్రులకు మరోసారి ఆయన గుర్తు చేయడం జరిగింది

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకూడదు.

- నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.
- ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చాలి.
- నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులంతా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పోలింగ్ రోజున సమయాన్ని తెలియజేస్తూ ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మట్కా,జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవిందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్ మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి లో జరుగు పి డి ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి.

- పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె.గణేష్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర స్థాయి జనరల్ కౌన్సిల్ ను ఏప్రిల్ 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు పిడిఎస్ జిల్లా కోశాధికారి జె గణేష్ తెలిపారు ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కౌన్సిల్ విజయవంత నికై గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చారిత్రక అంశాలను వక్రీకరిస్తూ దళిత గిరిజన, అనగారిన, మైనారిటీ వర్గాల ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు భారతదేశాన్ని లౌకిక దేశంగా కాకుండా హిందూ మత రాజ్యాంగ మార్చేందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా బ్రాహ్మణీయ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురాబోతున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఉన్నటువంటి దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిలో పోటీ పడుతుంటే మన దేశంలో ఉన్నటువంటి బిజెపి పాలకులు మతం పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టించి ప్రశ్నించిన ప్రజాస్వామిక వాదులపై ఫాసిస్ట్ క్రూర రాజ్య నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా రేపటి భవిష్యత్తు ను కాపాడుకోవడానికి విద్యార్థులంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడానికి విద్యారంగ సమస్యలపై చర్చించడానికి ఏప్రిల్ 27న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని విద్యార్థి శ్రేణులను కోరారు. ఈకార్యక్రమంలో రాజు. ప్రవళిక. పూజ. నందిని. సిద్ధూ. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు జూలూరుపాడులో ర్యాలీ

**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంల బాదావత్ హాతిరామ్ నాయక్:**కేంద్రంలో మూడోసారి బిజెపి జండా ఎగరేటం ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని స్థానిక సాయిబాబా దేవాలయం నుండి రోడ్ షో నిర్వహించిరు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు గెలవబోతుందని అందులో ఖమ్మం జిల్లా అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన మన బతుకులు ఏమిమారలేదని. ఆయన పేర్కొన్నారు. ఈసారి నన్ను ఆశీర్వదించి ఢిల్లీకి పంపిస్తే విద్య వైద్యం రంగాలలో అభివృద్ధి చేస్తానని. అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరు రమేష్. కిసాన్ మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు.మద్దినేని సతీష్. మండల అధ్యక్షులుసిరిపురపు ప్రసాద్. నున్న రమేష్ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి - డాక్టర్ దుర్గాభవాని




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రోగులను గుర్తించి, వైద్య సేవలందించాలని డాక్టర్ దుర్గ భవాని సూచించారు . గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని తెలియజేశారు. మలేరియా, డెంగీ వ్యాధులకు అందించే చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని దీంతో పాటు పలు రకాల వ్యాధులు వస్తాయన్నారు. ఇప్పటికే గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా లు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామంలో ఎంపీ కి కమలం గుర్తు పైన ఎమ్మెల్యేకి సైకిల్ గుర్తు పైన ఓటు వేయమని గడపగడపకు ప్రచారం చేసిన గూడూరు బిజెపిఅధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి(25-04-24)**
గూడూరు టౌన్ చెన్నూరు గ్రామంలో తిరుపతి పార్లమెంటు ఎన్డీఏ బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు కి కమలం గుర్తు మీద, అదేవిధంగా గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కి సైకిల్ గుర్తు మీద, మీ పవిత్రమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా గడపగడపకు వెళ్లి ఓటర్స్ ను అభ్యర్థించడం జరిగిది.ఈ కార్యక్రమలో గూడూరు నగర అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి యువ నాయకులు మధిర సునీల్ కుమార్, గూడూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులుఅధ్యక్షులు కటికల సురేష్, ఉపాధ్యక్షులు రావుల సీనయ్య గౌడు, ఆత్మకూరు కొండయ్య, ఓబీసీ ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందజేత

**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.**యాదాద్రి భువనగిరి జిల్లా:-
వలిగొండ మండల్:- నాతాళ్లగూడెం గ్రామానికి చెందిన కోరబోయిన యాదయ్య యొక్క కుమారుడు కోరబోయిన కృష్ణ (29)
ఆత్మహత్య చేసుకోగా సమాచారం తెలిసిన వెంటనే స్పందించి
యొక్క కుటుంబ సభ్యులకి, (%ూజీ=% ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో (5000వేల రూపాయలు ) అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు



గ్రామ యువత ,%ూజీ= ుఋఎ% , పాల్గొన్నారు

## టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ అయినారు..

- కేర్చిపెల్లి గ్రామం ఖాళీ అయినది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.** వలిగొండ మండలం కెర్చిపల్లి గ్రామం నుండి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షులు కందకట్ల సత్తిరెడ్డి,కళ్ళం అచ్చిరెడ్డి,వలమల్ల అమరేందర్,దయ్యాల కృష్ణ,దయ్యాల యాదయ్య,దయ్యాల ఐలయ్య,దొడ్డారపు పెంటయ్య,భర్మ గణేష్,భర్మ శ్రీ శైలం,శిలోజు వెంకటేష్ చారి,కళ్ళెం రామరెడ్డి,లోడె యాదయ్య,శ్యామల లక్ష్మయ్య,కందడి నర్సిరెడ్డి,దయ్యాల సత్యనారాయణ,కందడి రాంచంద్రారెడ్డి,గుండు సత్తిరెడ్డి,కందగట్ల లక్ష్మారెడ్డి,కందకట్ల వెంకట్, రెడ్డి కళ్ళెం సత్తిరెడ్డి 100 మంది బీఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేష్,యూత్ అధ్యక్షులు లోడె శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కోల వెంకటేష్,గునిగంటి బాలయ్య,శివకుమార్,శ్రీనివాస్ రెడ్డి,కిష్టారెడ్డి పాల్గోన్నారు.

## భువనగిరిలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కాయం.



భువనగిరి అసెంబ్లీ ప్రభారి మోతేపాక సాంబయ్య

**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 25.**
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ గారి అధ్యక్షతన ఈరోజు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పదాధికారులు మరియు ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి అసెంబ్లీ ప్రబారి మోతేపాక సాంబయ్య హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 1 తారీకు నుండి 8 తారీకు వరకు జరిగే కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని కోరారు మరియు మే 3 వ తేదీన చౌటుప్పల్ లో జరిగే బారీ బహిరంగ సభకు ప్రధాని మోడీ గారు హాజరవుతారు ఈసభను విజయవంతం చేయాలని కోరారు ,అదేవిధంగా బూర నర్సయ్య గౌడ్ గెలుపు కూడా బూత్ ఓటర్ల పైన వుంటుంది కాబట్టి రానున్న భువనగిరి లోక్సభ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బూత్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్ పైన వుందని అన్నారు, కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటును అభ్యార్థించాలని అన్నారు,తెలంగాణ ఓటర్లు బిజెపి వైపు వున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు లిఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్ ,లోడే లింగస్వామి గౌడ్ సీనియర్ నాయకులు బందారపు రాములు మండల ఉపాధ్యక్షులు డోగ్పర్తి సంతోష్,గంగదారి దయాకర్, కోశాధికారి అప్పిషెట్టి సంతోష్ ,మండల కార్యదర్శులు మందుల నాగరాజు , %దీజీవీ% బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్, %దీజీవీ% అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,%దీజీవీ% జిల్లా కార్యవర్గ సభ్యులు దంతూరి అరుణ్,బీజేవైఎం మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి, ,కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త రామచంద్రం బూత్ అధ్యక్షులు బొంత భాస్కర్, భిక్షపతి , తదితరులు పాల్గొన్నారు

## మహిళల శ్రేయస్సు కోసం బాబు మళ్ళీ సి ఎం గా రావాలి అనే కార్యక్రమంలో భాగంగా.



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (25-04-2024)**నియోజవర్గ %చీణూ% కూటమి అభ్యర్థి పాశిం .సునీల్ కుమార్ సూచనల మేరకునియోజకవర్గ పరిశీలకులు %ాఖ% కరీముల్లా గారు.ముఖ్యఅతిధిగా.
చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి.కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో.
నియోజవర్గ %చీణూ% కూటమి అభ్యర్థి పాశిం .సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి పాశి%శీ%. సంధ్యారాణి ముఖ్య అతిథిగా.చిట్టమూరు మండలం, చిట్టమూరు పంచాయితీ నందు సూపర్-6 పథకాల గురించి మహిళలతో సమావేశం నిర్వహించి వివరించడం జరిగింది.
రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గూడూరు శాసనసభ్యులు గా మన పాసిం.సునీల్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని,గూడూరు అభివృద్ధికి బాటలు వెయ్యాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండాల.లీలావతి,పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం. శ్రావణి రెడ్డి,పార్లమెంట్ కార్యదర్శి గుండాల.భారతి,పార్లమెంట్ కార్యదర్శి ఆరూరు.భార్గవి,నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ళ.సుబ్బమ్మ,మండల అధ్యక్షురాలు సునీత,మహిళా సర్పంచ్లు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్యే హరిప్రియ

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిది ఏప్రిల్ 25,**ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం గోల్యతండా గ్రామనికి చెందిన మాలోత్ శోభన్ -జ్యోతి వివాహ వేడుకల కార్యక్రమానికి ఎల్లందు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా హాజరైయ్యారు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి, వారిని ఆశీర్వదించారు ఖఈ వివాహ వేడుకల కార్యక్రమానికి టేకులపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గోల్యతండా గ్రామ యూత్, వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**
ఇంటర్ ఫలితాలలో అఖండ విజయాన్ని అందుకున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జేఈఈ ఫలితాలలోను సత్తా చాటి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదల చేసిన
ఎన్.టి.ఏ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం పట్టణానికి చెందిన. లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఐఐటీలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరైన కేలోత్ సాహితి 76.75 శాతం మార్కులతో 5756 ర్యాంకు సాధించారు అదేవిధంగా భూక్య నిహారిక 67.41 శాతం మార్కులతో9722 ర్యాంకు ను సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారులి కైవసం చేసుకుని ఐఐటీ సీట్లు సాధించేందుకు మార్గం సుగమం చేసుకున్నారు.
జేఈఈ మెయిన్స్ లో చక్కని మార్కులు సాధించిన ఈ విద్యార్థినిలను గురువారం నాడు కళాశాలలో జరిగిన సమావేశంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబు అభినందించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో తమ లిటిల్ ఫ్లవర్స్ బాల బాలికలు తమ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారని, అలాగే జేఈఈ మెయిన్స్ లో కూడా తమ కళాశాల విద్యార్థినిలు దేశస్థాయిలోనే ఉత్తమ మార్కులు కైవసం చేసుకోవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి కారుకులైన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. అనంతరం కళాశాల ఆవరణలో ర్యాంకులు సాధించిన విద్యార్థినుల తల్లిదండ్రులను ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపకలను అందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీరు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 25,**సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26 వ తారీఖు నుండి 20.05.2024 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడునని ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు (బాలురు మరియు బాలికలు) 26.04.2024 శుక్రవారం ఉదయం 10.30 గంటల లోపు కొత్తగూడెం ఏరియా



స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కు వారి యొక్క పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు పత్రికా ప్రకటన లో భాగముగా తెలియజేశారు.
ఈ క్రింద తెలిపిన సమయాలలో తేదీ: 26.04.2024 నుండి 20.05.2024 వరకు ఆయా వేదికలలో జరుగునని తెలియజేయడమయినది.
క్రమ సంఖ్య క్రీడ స్థలం ఉదయం సమయం
సాయంత్రం సమయం 1 ఫుట్ బాల్ , సాధన (గ్రౌండ్స్) రామవరం, ఉదయం 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
2 వాలీ బాల్,సిఈఆర్ క్లబ్, రుద్రంపూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
3 అథ్లెటిక్స్, ప్రొఫెసర్ జయశంకర్ (గ్రౌండ్స్), గౌతమ్ పూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
4.కిక్ బాక్సింగ్, రెస్క్యూ (గ్రౌండ్స్) 3ఇంక్లైన్, 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
5 హాకీ, ప్రొఫెసర్ జయశంకర్ (గ్రౌండ్స్), గౌతమ్ పూర్ 6.00 గం - 8.00గం వరకు సాయంత్రం 5.00 గం - 6.30 గం వరకు
పైన తెలిపిన ఆటలలో ఆసక్తి గల ఉద్యోగుల పిల్లలు ఆయా వేదికలలో, పైన తెలిపిన తేదీలు మరియు సమయాలలో పాల్గొని, క్రీడలలో నైపుణ్యం సంపాధించి ఈ వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవలసినది గా కొరడమైనది.

## కాంగ్రెస్ ప్రజాపాలనతోనే మార్పు.

● ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం కలిసిన మువ్వా .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘు రామిరెడ్డిను టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనతోనే మార్పు మొదలైందని అన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణీ, ధర్నాచౌక్ పునరుద్ధరణ, పూలే ప్రజాభవన్ లోకి అందరికీ ప్రవేశం, గ్యారంటీల లబ్ధికి నిరంతర ధరఖాస్తుల స్వీకరణ, అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డుల జారీకి నిర్ణయం, ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. హస్తం గుర్తుకే ఓటేసి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా మువ్వా అభ్యర్థించారు. ఖమ్మం ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మంలో నిర్వహించిన నావి నేషన్ కార్యక్రమంలో మువ్వా పాల్గొన్నారు. ఆయన్ను కలిసిన వారిలో దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), కాల్నేని సాయి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# కేంద్ర సాయుధ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ

**ఏప్రిల్ 25 సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**
సాధారణ ఎన్నికలు-2024 విధుల నిమిత్తం ఇప్పటివరకు ప్రకాశం జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ దళాలు ( %జ్రాఖీ, దీూఖీ%) మరియు తమిళనాడు ఆర్మడ్ రిజర్వు పోలీసులతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల గురించి, పోలింగ్ స్టేషన్, చెక్ పోస్ట్ లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వివరాలు జిల్లా భౌగోళిక పరిస్థితుల మరియు ఇతర విషయాల గురించి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేసారు ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలు మార్గదర్శకాలను అనుసరిస్తూ సమర్ధవంతంగా నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ప్రజలలో ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, ఏరియా డామినేషన్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తు లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా పటిష్ట బందోబస్త్ చేస్తూ %జుఎవీ% భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు రవాణా చేసేటప్పుడు పోలింగ్ ప్రక్రియ ముగిశాక ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లోకి చేర్చి భద్రపరచడం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అన్ని శాఖల సమావేశం పటిష్ట బందోబస్తు నిర్వహించేలా అన్ని రకాల మౌలిక సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే అధికారులకు తెలియజేయాలని ఎన్నికలు సజావుగా, సాఫీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ సూచించారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్ మరియు సాయుధ దళాల అధికారులు పాల్గొన్నారు.





## దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం.



● బిజెపి నాయకురాలు ఎంపిటిసి చల్లా తిరుమల దేవి,నాగులు

**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :దేశ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని తల్లాడ ఎంపీటీసీ చర్ల తిరుమల దేవి తెలిపారు. గురువారం ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో తల్లాడ ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, మండల నాయకులు జిల్లా నాగులు దంపతులు వారి అనుచరులు కొంతమందితో కలిసి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి నాయకత్వం చల్ల తిరుమల దేవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి పార్టీలోకి ఆహ్వానించారు. తల్లాడ మండలం నుంచి ఇంకా చేరికలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ చల్ల తిరుమలాదేవి స్వాతంత్ర సభ్యురాలుగా గెలిచి ఎంపీటీసీగా పలు సేవలు అందించారు. జన ఆదరణ కలిగిన నాయకులు పార్టీలోకి రావడం సంతోషకరమైన విషయం అని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు చల్లా నాగులను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించారు. తల్లాడ మండలం నుంచి చేరికలతో మండలంలో బిజెపి పార్టీ మరింత ప్రతిష్టంగా పార్టీ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తారని సూచించారు. ఈ సందర్భంగా చల్ల తిరుమల దేవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఖమ్మం వినోద్ రావు వారితోనే అభివృద్ధి సాధ్యమని భావించి బిజెపిలో చేరేయమని తెలిపారు. మోడీ ప్రభుత్వ కులమతాలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యమని దేశ సంక్షేమ అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి ఒక్కరు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిజెపి అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, రాయల రమేష్,చౌడ నాగేశ్వరావు,చల్ల నరేష్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, సోలంకి ప్రవీణ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు జూలూరుపాడులో ర్యాలీ



**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గంల బాదావత్ హాతిరామ్ నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కేంద్రంలో మూడోసారి బిజెపి జండా ఎగరేటం ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని స్థానిక సాయిబాబా దేవాలయం నుండి రోడ్ షో నిర్వహించిరు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు గెలవబోతుందని అందులో ఖమ్మం జిల్లా అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన మన బతుకులు ఏమిమారలేదని. ఆయన పేర్కొన్నారు. ఈసారి నన్ను ఆశీర్వదించి ఢిల్లీకి పంపిస్తే విద్య వైద్యం రంగాలలో అభివృద్ధి చేస్తానని. అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరు రమేష్. కిసాన్ మోర్చా జిల్లా ఉప అధ్యక్షులు.మద్దినేని సతీష్. మండల అధ్యక్షులుసిరిపురపు ప్రసాద్. నున్న రమేష్ మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంక్ సాధించిన కోదండ రామాపురం విద్యార్థిని..

● అభినంధించిన గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్..

**ఖమ్మం / తల్లాడ , ఏప్రిల్ 25 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):**ఏన్కూర్ మండలంలోని మారుమూల ప్రాంతం కోదండరామాపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన బానోత్ జంకిలాల్, చిలకమ్మల కుమార్తె బానోత్ ప్రగతి ప్రాధమిక విద్యను తిమ్మరావుపేటలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో చదివి శిక్షణ పొంది వైరా గురుకులంలో సీటు సాధించిన ప్రగతి 10వ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ ప్రోత్సాహంతో వరంగల్ సి. ఓ. ఈ లో సీటు సాధించి బుధవారం విడుదల అయిన ఇంటర్ ఫలితాలలో 467 మార్కులు సాధించి స్టేట్ 2 వ ర్యాంక్ సాధించింది. చిన్నప్పటి నుండి గురుకులంలో చదువుతూ తమ గ్రామం పేరును తెలంగాణ రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టినందుకు వారి కుటుంబం ని గ్రామస్థులందరు అభినందించారు. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మీడియాతో మాట్లాడుతూ



2015లో తమ స్కూల్ ప్రారంభంలో మొట్ట మొదటి అడ్మిషన్ పొందిన ప్రగతి స్టేట్ రెండవ ర్యాంక్ సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందని, ఈ గ్రామం నుండి గురుకుల కొరకు శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి గురుకులాలలో సీట్లు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, తమ గ్రామంలోని ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో స్కూల్ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆ గ్రామంలోని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసిన తహసిల్దార్ రవికుమార్..



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం తల్లాడ మేజర్ పంచాయతీలో తల్లాడ తహ శీల్దార్ రవికుమార్ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, కేతినేని చలపతిరావు, గాదే కృష్ణారావు, ఆర్ఐ భాస్కర్ నాయక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు తుమ్మలపల్లి రమేష్..



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పులి అనంతరామయ్య మనవడు గోపిశెట్టి రాకేష్, సాహిత్య రిసెప్షన్ వేడుక కార్యక్రమం గురువారం ఎడ్ల బంజర గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సూదా నరసింహారావు, పిన్ని నరసింహారావు(నడిపి), ముస్లిం మైనార్టీసీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, తదితరులు ఉన్నారు.

# పోలీస్ అబ్జర్వర్ ను కలిసిన ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ




ఏప్రిల్ 25 సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని పార్లమెంటరీ నియోజకవర్గం పోలీస్ అబ్జర్వర్ గా నియమితులైన హసీబ్ ఉర్ రెహమాన్ ఐపీఎస్ గారిని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు మరియు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.
ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల నోడల్ పోలీస్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో పోలీస్ అబ్జర్వర్ గారు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నైసర్గిక మరియు భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల దృష్ట్యా పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు విధులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ వివరించారు.

131,132

## ఘనంగా మంగళవార్త దేవాలయ మహెూత్సవ వేడుక

**భక్తిపారవశంతో ప్రత్యేక పూజలు చేసిన క్రైస్తవ విశ్వాసులు**

**ఏసుక్రీస్తు పాపులను రక్షించుటకే ఈ భూమికి వచ్చారు**

**విచారణ గురువులు**

**ఫాదర్ మార్టిన్ పసల**

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య (జయరాజ్) ఏప్రిల్ 25:సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని మంగళ వార్త దేవాలయ పండుగ మహెూత్సవం గురువారం ఘనంగా జరిగింది. దివ్యాబలి పూజలో ఫాధర్ మార్టిన్ పసల మాట్లాడుతూ ఈ కడవరి దినములలో మనుషుల మధ్య ప్రేమ ఆప్యాయత అనురాగం అంతరించి పోతుందని కుల మత భేదాలు లేకుండా మనుషులందరూ ఐక్యంగా ఉండి ఉన్నవారు లేని వారు అని తేడా లేకుండా జీవితంలో ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలసి మెలసి జీవించాలని జీవిత పరమార్థం తెలుసుకొని క్రీస్తు జనన మరణ పునరుత్థానం యొక్క సందేశాన్ని ప్రజలందరూ తెలుసుకొని సమాధానంతో క్రీస్తు ప్రేమలో జీవించాలని యేసు క్రీస్తు పాపులకొరకే ఈ భూమికి వచ్చారని నీతి మంతుల కొరకు కాదని ఆయన మన పాపముల కొరకు సిలువ వేయబడి మరణము నొంది తిరిగి లేవారని అన్నారు.ఈ పండుగలో మంగళ వార్త దేవాలయాన్ని ప్రతి క్రైస్తవ విశ్వాసులు బంధు మిత్రులు కుటుంబ సమేతంగా వచ్చి దేవాలయాన్ని సందర్శించి దేవుని దీవెనలు పొంది క్రీస్తు ప్రేమలో జీవించాలని అన్నారు.అనంతరం ఫాదర్స్,సిస్టర్ ను చర్చి కమిటీ పెద్దలు శుభోదయ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.
మధ్యన్యం 3 గం లకు ఒత్తుల సమర్పణ సాయంత్రం 5 గం లకు భక్తులు ప్రత్యేక గీతాలాపన లతో గ్రామ వీధుల్లో తేరు ప్రదక్షిణ చేస్తూ ఆలయ అవరణలోకి రాగా దివ్య సత్ ప్రసాద ఆరాధన జరిగింది
8 గంలకు దేవాలయ ఆవరణలో వినూత్న రీతిలో టపాసులు కాల్చారు ఇట్టి కార్యక్రమంలో
ఇట్టి కార్యక్రమంలో చర్చి కమిటీ పెద్దలు గోపు బాల్ రెడ్డి గాదె జార్జిరెడ్డి, బోయపాటి అంతోనిరెడ్డి,సంఘం ఆంటోని, కొమ్మారెడ్డి బాల్ రెడ్డి, తుమ్మా జోసెఫ్ రెడ్డి , తిరుమలరెడ్డి బాల శౌరెడ్డి రాయ చిన్నపు రెడ్డి తుమ్మ జోసెఫ్ రెడ్డి శుభోదయ యువజన సంఘ అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి సంఘం, సభ్యులు గాదె పవన్ రెడ్డి ,తానం బాల రెడ్డి,కందుల కిరణ్ కుమార్ రెడ్డి,సలిబండ్ల రాజేష్ రెడ్డి కొమ్మా రెడ్డి రంజిత్ రెడ్డి గోపు అఖిల్ రెడ్డి మరియు దివ్యబలి పూజా కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల పలు విచారణ చర్చి ఫాదర్లు, మత కన్యలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మలేరియా నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



● డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధిఏప్రిల్ 25,ఇల్లందు నియోజకవర్గం గార్ల మండలం మల్కనూర్ పి హెచ్ సి నందు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలన కార్యక్రమం లో భాగంగా
ఇన్చార్జి వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ గారు మాట్లాడుతూ మలేరియా నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎక్కడ నీటి నిలువలు లేకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.
ఎక్కువగా తడి ప్రాంతాలు నీటి నిల్వ ఉండే ప్రాంతాలు, టెర్రస్, కొబ్బరి బొండాలు, డ్రమ్ములు, మురికి కాలువలు,టైర్లు , పగిలిన బకెట్లు, సెప్టిక్ ట్యాంకులు సంపులు, నీటి తొట్లు వంటి నీటి నిల్వలు ప్రాంతాల్లోనే దోమలు గుడ్లు పెట్టి సంఖ్య ప్రబలడానికి కారణం అవుతా ఉన్నాయి కావున ఎక్కడా నీటి నిల్వలు లేకుండా శుభ్రతా పాటిస్తే దోమల పెరుగుదలని నివారించవచ్చన్నారు.
తద్వారా మలేరియా, డెంగ్యూ , చికున్ గున్య, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాదుల నుంచి మనల్ని మనం కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు .
దోమ కాటు వల్ల వచ్చే మలేరియా వ్యాధి సోగినట్లయితే వెంటనే రక్త పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకొని తగు చికిత్సలు తీసుకోవాలి మరియు వైద్యులను సంప్రదించాలని సూచించారు.
ముఖ్యంగా పెద్దలు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు అన్ని విభాగాల సిబ్బంది దోమలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కలిగిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పరిసరాల పరిశుభ్రత మరియు పరిశుద్ధ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ రవితేజ , డాక్టర్ నవీన్ , శ్రీహరి, మరియు యమ్ యల్ హెచ్ పిలు, ఏ ఏన్ యమ్ లు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న పలు పార్టీ రాజకీయ నాయకులు.

● " కూటికోసం కోటి విద్యలు అనే సామెతను విన్నం కానీ.!"
● "ఓటు కోసం కోటి తిప్పలు, ఇప్పుడు చూస్తున్నాం.!"
● "స్థాయి పెరగడం వాళ్లనేనా' ప్రజలకు దూరం.! ఓటర్లకు ఈ భారం.!"



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"నాడు చర్చల పేరుతో పీపుల్స్ వార్ జనశక్తి పార్టీలను పిట్టలను చంపినట్టు చంపిన పార్టీ నాయకులు, నేడు ఓట్ల కోసం మావోయిస్టుపార్టీ సానుభూతి కొరకు ఆరాటపడుతున్న పలు పార్టీ నాయకులు.? సమాజం లో భ్రష్టు పట్టిన రాజకీయ కార్యకలాపాలను నిలదీసేందుకు ప్రెస్ నోట్ తో సిద్ధమైన, మాజీ ఎం.పీ.పీ డాక్టర్ జాడి, రామరాజు నేత" కన్నాయిగూడెం ఏప్రిల్ 25 గురువారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో భారతీయ జనతాపార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎం.పీ.పీ డాక్టర్ జాడి రామరాజు నేత" మాట్లాడుతూ ఆదివాసి దళిత బహుజన వర్గాల ఓట్ల కోసం మరియు మావోయిస్టు పార్టీ సానుభూతి కొరకు సతీష్ గాడ్ ఎన్కౌంటర్లో మృతి చెందిన శంకరన్న కుటుంబాన్ని తెలంగాణ పలు పార్టీ నాయకులు పరమశించడానికి ప్రధాన కారణం ఏంటి.? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు భాగంగా తాను మాట్లాడుతూ మావోయిస్టు పార్టీపై సానుభూతి ఉంటే, తోటి ప్రాణం మీద గౌరవం ఉంటే, సామరస్యం గా మాట్లాడాలి కానీ, ఇలా ఎన్కౌంటర్ల తో భయభ్రాంతికి గురి చేస్తే, ప్రజల సమస్యల కోసం పోరాడే పార్టీ సంఘాలు ఇక ఎలా.? జనజీవన స్రవంతిలో కలుస్తాయని అన్నారు. అంతేకాకుండా ఒకపక్క ప్రభుత్వం ఎదురు కాల్పులు చేస్తూ, మరో పక్క అదే పార్టీకి చెందిన శ్రేణులు పోయి పరామర్శించడం ఇది ముమ్మాటికి ఓట్ల కోసం వేసే బాట కాదా.! అని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో అవసరానికి అనుగుణంగా మాట్లాడే పార్టీలే ఉన్నాయి కానీ, ప్రజల అవసరాలను తీర్చే పార్టీలు మాత్రం కనుమరుగవుతున్నాయని. నేడు తెలంగాణ రాజకీయ ప్రవర్తన గురించి మరోమారు జ్ఞాపకం చేశారు. ఆనాడు ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారంలోకి రావడం కోసం నాటి పీపుల్స్ వార్ జనశక్తి పార్టీలతో అధికారంలోకి వస్తే పీపుల్స్ వార్ జనశక్తి పార్టీలకు అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చర్చల పేరుతో పిట్టల్ని కాల్చి చంపినట్టు చంపిన పార్టీ ఏది అనే విషయం జగమెరిగిన సత్యమే అంటూ మాట్లాడారు. నేడు మావోయిస్టు నేత శంకర్రావు కుటుంబాన్ని పరమశించడం చూస్తుంటే మావోయిస్టు పార్టీ సానుభూతి మరియు ఆదివాసి దళిత బహుజన వర్గాలను నమ్మించి పార్లమెంటు ఎన్నికలలో లబ్ధి పొందడం కోసం ఆ పార్టీ ఎంతకి తెగించడానికైనా సిద్ధపడింది అంటూ అంతే కాకుండా, అదేవిధంగా మావోయిస్టులపై నాటి రాష్ట్రంలో ఆ పార్టీ ప్రభుత్వం ఎంతోమందిని ఎన్కౌంటర్లు చేసినప్పటికీ ఒక్కరి కుటుంబ నైనా.! పరామర్శించిన చరిత్ర ఇప్పుడున్న ఉన్నదా.! అని అన్నారు అదేవిధంగా 8 పార్టీ నాయకులు రాజకీయ అవసరాల కోసం పార్టీ నాయకులు ఈ భూమి మీద ఉన్న 84 లక్షల జీవరాశులతో లబ్ధి పొంది తర్వాత పక్కకు నెట్టిన చరిత్ర ఆ పార్టీకి మాత్రమే సొంతమని అన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పల్లెల్లో ఆదివాసి దళిత బహుజన వర్గాల ఇండ్లపై పోలీసులు దాడి చేసి తినే గింజలలో మందు కలిపినా" మాట్లాడని పార్టీ నాయకులు ఈ రోజు పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రసార ఆర్భాటల కోసం మావోయిస్టు శంకరన్న కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అదే విధంగా నాడు నేడు ఆ పార్టీ విధానాలను మేధావులైన పత్రిక మిత్రులు ఒక్కసారి గమనించాలి. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులు కావాలా లేక మన ప్రాంత అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు చేసే నాయకులు కావాలో తెలియపరచాల్సిన బాధ్యతల్లో మీడియా రంగం ముఖ్యపాత్ర పోషించాలి అని అన్నారు. అదిలాబాద్ జిల్లాలో ఆదివాసి దళిత బహుజన వర్గాల ప్రజలను నమ్మించి రాజకీయ లబ్ధి పొందడం కోసం చూస్తున్నారని అన్నారు. ఓటర జరభద్రం పోరాడితే పోయేది ఏమీ లేదు ఎదవ బానిస సంకెళ్లు తప్ప ఈ సమాజం కోసం నీ ఓటును వినియోగించు. నీ కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం కరెన్సీ నోటు కి అమ్ముడుపోకు, నోటు కోసం ఒక్కరోజు తలవంచితే ఐదు సంవత్సరాలు నీ మెడలపై కూర్చుంటారు జరభద్రం కోటరా. మేలుకో యువతరమా.! భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్ర బాధ్యతను ప్రతి పౌరుడు తీసుకోవాలని కన్నాయిగూడెం ప్రెస్ మీట్ లో మాజీ ఎం.పి.పి డాక్టర్ జాడి, రామరాజు అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జటప్రోలు మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

● జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో వేముల వారి వివాహ వేడుకకు హాజరైన గ్రామ సర్పంచ్ ఎస్కే ఖాజ . జటప్రోలు గ్రామానికి చెందిన వేముల నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు వారి అన్న అయిన రఘు ప్రసాద్ హారతి ల వివాహం బుధవారం జరగగా గురువారం వారి స్వగృహం నందు విందు ఏర్పాటు చేయగా ఆ విందులో ఆయన పాల్గొని ఆ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు



ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు ఎస్.కె షాబుద్దీన్, సుల్తాన్ , మాసుం తదితరులు పాల్గొన్నారు

## బి.జే.పీ ఓ.బి.సి. మోర్చ్ అధ్వర్యంలో ఓ.బి.సి. సామాజిక సమ్మేళనం..



సి కే న్యూస్ (సంపత్ ) ఏప్రిల్ 25:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రకాష్ గార్డెన్స్ లో గురువారం నాడు ఏర్పాటు చేసిన బి.జే.పీ ఓ.బి.సి. మోర్చ్ అధ్వర్యంలో ఓ.బి.సి. సామాజిక సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓ.బి.సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు పరిధిలో బి.సి కూలాలు అందరూ ఏకమై బి.జే.పీ. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించుకొని ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న బీ.సి. బిడ్డను గెలిపించు కోనీ పార్లమెంటు కు పంపిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు దుర్గపతి లక్ష్మీ నారాయణ,తాడూరి శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్,ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజయ్,గనాటే. రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు పార్లమెంటు ఇంచార్జ్ గొంగళ్ల మహేష్,ఓబిసి రాష్ట్ కార్యదర్శి జక్కుల రాజు,బిజెపి ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్,అన్నం శివకుమార్,ఓ బి సి స్టేట్ ప్రెసిడెంట్ బీసీ జాతీయ మెంబర్ డి.ధనలక్ష్మి,బిజెపి రాష్ట్ర కార్మిక సభ్యులు దాసరి మల్లేశం,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,దాసోజు బిక్షమయ్య చారి,తండం తండా రమేష్ గౌడ్,ముస్త్రాల వేణు వేణుమాధవ్,బైరగోని మహేష్ గౌడ్,పసులాది రామచంద్రం,కూరపాటి శ్రవణ్,తంగళ్ళపల్లి గిరిధరాచారి,కార్యదర్శులు,కోశాధికారి రతరపు సత్తయ్య,అధికార ప్రతినిధి,పల్లె కాడ బసవయ్య గౌడ్,పాలేరు పట్టణ బిజెపి అధ్యక్షుడు నందగంగేష్,ఆలేరు ఓ బి సి అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు కళ్లెం రాజు,వడ్డేమాన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ను గెలిపించండి



సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 25:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్భనాపురం గ్రామంలో జరిగిన సిపిఎం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గారు పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలో ప్రతి నియోజకవర్గంలో సమస్యలపై అవగాహ ఉన్న వ్యక్తిగా గత 15 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాలలో ఉంటూ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీరు నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు.అంతే కాకుండా ఆలేరు ప్రాంతంలో శర్భనాపురం గ్రామం ఉద్యమాలకు పెట్టింది పేరని, అమరజీవి కామ్రేడ్ సూదగాని ఎట్టన్న ఆశయ సాధన కోసం, ఆయన వారసుడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. ప్రస్తుతం వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు శర్భనాపురం గడ్డ మీద ఎట్టన్న స్తూపం సాక్షిగా ఎన్నికల్లో డబ్బు,మద్యం లేకుండా సాధారణంగా ఎన్నికల్లో పోటీకి వెల్దామా? ఆ దమ్ము ధైర్యం మీలో ఉందా? అని ప్రశ్నించారు. గతంలో మీకు ఓటు వేసి గెలిపిస్తే మీరు భువనగిరి కి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని సవాలు విసిరారు.అనంతరం డివైఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్ కొడుకు మిథున్ తేజ్ జహంగీర్ గెలుపు కోరుతూ తాను దాచుకున్న డబ్బును విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మటూరి బాలరాజు, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, బుగ్గ నవీన్, జూకంటి పౌల్, దాసి శంకర్, శాఖ కార్యదర్శి కారే రాజు, మాజీ సర్పంచ్ సూదగాని నర్సమ్మ, సిరిగిరి స్వప్న, స్వామి, బద్దం ముత్తిరెడ్డి, రామచర్ల సిద్ధులు,సైదాపురం నరేష్,సూదగాని నరేందర్, నవీన్,బుగ్గ ప్రవీణ్, సైదాపురం ప్రశాంత్, తుంగ కిరణ్, గడ్డమీది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం**



ఖమ్మం: కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో, ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ.. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ... ఓట్లు అభ్యర్థించారు. అమ్మా..అక్కా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.. తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశం..
కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి నాయకులంతా తమ ప్రాంతాల్లో యువ న్యాయ్ పథకం గురించి వివరించి, చైతన్యం నింపి .. భారీ మెజారిటీకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఆ అప్పుల భారం మోయాల్సింది మనమే!

ఎన్నికల ధ్వని, వేడి మధ్య, సుప్రీంకోర్టులో ఒక పిటిషన్‌పై వాదోపవాదాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రాల రుణ పరిమితి నిబంధనపై ఆర్టికల్ 131 కింద కేరళ రాష్ట్రం భారత యూనియన్‌పై ఆ వ్యాజ్యం వేసింది. రాష్ట్రం తెచ్చుకునే నికర రుణాలపై జాతీయ స్థాయి ప్రభుత్వం పరిమితి విధించి చర్యలు తీసుకుంటోందని, ఇది ఆర్టికల్ 293 ప్రకారం యూనియన్ అధికారాల్ని ఉల్లంఘించటమేనని కేరళ వాదన. ద్రవ్య నిబంధనలను ఉల్లంఘించి రాష్ట్రం అప్పులు తెచ్చుకునేందుకు యూనియన్ విధిగా అనుమతిచ్చేలా కోర్టు ఆదేశం ఇవ్వాలని రాష్ట్రం కోరింది. పిటిషన్‌పై సుప్రీంకోర్టు విజ్ఞతతో స్పందించింది. రాష్ట్ర అభ్యర్థనను తోసిపుచ్చుతూ ఏప్రిల్ 1న ఆదేశం ఇచ్చింది. ఈ కేసులో రాజ్యాంగపరంగా ఉత్పన్నమయ్యే కీలక ప్రశ్నలను న్యాయమూర్తులు సూర్యకాంత్, కె.వి విశ్వనాథన్‌ల బెంచ్ అయిదుగురు జడ్జీల విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. రాబోయే తరాల భవిష్యత్తు కేవలం ఎన్నికల తీర్పుల వల్ల నిర్ణయం కాదు. యూనియన్, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అప్పులు, ఖర్చు తీరు, భవిష్యత్తు భారాలు కూడా కీలక పాత్ర వహిస్తాయి. ఈ నేపథ్యంలో, పౌరులుగా, పన్ను చెల్లించేవారుగా సుప్రీంకోర్టు ముందున్న ఈ కీలకాంశాన్ని మనం కూడా పట్టించుకోవాలి. ప్రజలుగా మన భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. అందువల్ల, ఈ కీలక వాదనల్లో మనందరం పరోక్షంగా భాగమవ్వాలి. ఒక వ్యక్తి, కుటుంబం, సంస్థ లేదా ప్రభుత్వం ఏదైనా కావచ్చు, తమ ఆర్థిక వనరుల్ని జాగ్రత్తగా, వివేకంతో నిర్వహించుకోవాలిబీ లేకుంటే, దివాలా తీస్తాయి. ఆరోగ్యకరమైన ఆర్థిక నిర్వహణకు ప్రాతిపదిక నాలుగు అంశాలు. మొదటిది, మన రోజువారీ ఖర్చు మన స్థిర ఆదాయం పరిధి లోపే ఉండాలి. ఆదాయం కంటే రోజువారీ ఖర్చుకి ఎక్కువ వ్యయం చేస్తే, అప్పు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఖర్చు పోగా మన ఆదాయంలో అదనంగా ఏమీ మిగలదు కాబట్టి, అప్పు తిరిగి చెల్లించటం మాట అలా ఉంచి, వడ్డీ కట్టటం కూడా సాధ్యం కాదు. అప్పుకి వడ్డీ కోసం మళ్లీ అప్పు చేయాల్సి ఉంటుంది. చివరికి అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తుంది. రోజువారీ బడ్జెట్ ఖర్చులో అటువంటి లోటు ఏర్పడితే (మనం ప్రభుత్వంలో రెవెన్యూ లోటు అని పిలుస్తాం) మనుగడ అసాధ్యమవుతుంది. మన పిల్లలు, వారసులకు తమ తల్లిదండ్రులు, పూర్వీకుల నుంచి కొండలా పేరుకుపోయిన అప్పులు వారసత్వంగా సంక్రమిస్తాయి. అదికూడా బాకీల్ని తీర్చటానికి ఎటువంటి ఆస్తుల్ని, ఆదాయాల్ని చూపకుండా. ఏ కుటుంబం, సంస్థా అటువంటి దుబారా ఖర్చుని తట్టుకుని నిలబడలేవు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతాయి. రెండో అంశం, భవిష్యత్తుపై పెన్షన్ల చెల్లింపు వంటి భారాల్ని మోపితే, వాటికి కేటాయింపుల్ని ఇప్పుడే చేయాలి. లేకుంటే, ఆదాయ మార్గంలేని భవిష్యత్తు వ్యయం పెరిగిపోతుంటుంది, సంస్థ ఖాయిలా పడుతుంది. కుటుంబాలు సాధారణంగా ఏం చేస్తుంటాయి? ప్రతి నెలా డబ్బును పొదుపు చేసి, భవిష్యత్తు వ్యయానికి భద్రపరచుకుంటాయి. ఆ తర్వాత, ఆస్తులు కొంటాం, లేదా భవిష్యత్తులో ఆదాయం కోసం స్టాక్‌లలో, డిపాజిట్లలో పెట్టుబడి పెడతాం. కానీ, భారత్‌లో చాలా ప్రభుత్వాలు రోజువారీ ఖర్చులకు కూడా భారీగా అప్పులు చేస్తున్నాయి. అందుకు తగ్గ ఆస్తులు, భవిష్యత్తు ఆదాయం లేక అప్పు ఇంతింతై అన్నట్లు పెరిగిపోతోంది. మూడోది, అప్పుల్ని పెట్టుబడులకు ఉపయోగించినంత మాత్రాన సరిపోదు. ఆస్తుల్ని పెంచటంపై చేసే వ్యయం సద్వినియోగమయ్యేలా ఉండాలి. ఖర్చుకు తగ్గ ఫలితం వచ్చేలా సరైన విశ్లేషణ చేయాలి. ఖర్చుల కంటే ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని నిగ్గుతేల్చుకోవాలి. ఆస్తుల పేరుతో దారీతెన్నూలేని వంతెనల్ని, నివాసానికి జనం ఇష్టపడని పట్టణాల్ని నిర్మిస్తే అప్పు తెచ్చిన డబ్బు వృథా అయినట్లు. తెలంగాణలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకైన అసంబద్ధ భారీ వ్యయంపై పెద్దఎత్తున వివాదం కొనసాగుతోంది. సాగునీరు అందించటానికి ఎకరాకి రూ.4%-%5 లక్షలు పెట్టుబడి వ్యయం చేశారు. నిర్వహణ, వగైరాల కోసం ప్రతి సంవత్సరం రూ.40%-%50వేల దాకా ఎకరాకి వెచ్చించాల్సి ఉంటుంది. పెట్టిన ఖర్చుతో పోలిస్తే, ఈ సాగునీటి ప్రాజెక్టు వల్ల రైతుకి నికరంగా పెరిగే ఆదాయం తక్కువ. అప్పుల డబ్బుని ఆ రకంగా ఖర్చు చేస్తే, అది 'పెట్టుబడుల' కోసమైనా సరే, చివరికి రాష్ట్రాన్ని దివాలా తీయిస్తాయి. కాబట్టి అప్పు చేసి తెచ్చిన డబ్బు ఆస్తుల నిర్మాణానికి, భవిష్యత్తు ఆదాయాన్ని పెంచటానికి ఉపయోగపడటంతోపాటు ఆ పెట్టుబడి అర్థవంతంగా, కచ్చితంగా ఖర్చుకు తగ్గ ఫలితమిస్తుందని కూడా మనం నిర్ధారించుకోవాలి. నాలుగోది, అప్పు తెచ్చిన డబ్బుని మనం ఆస్తుల నిర్మాణానికి వినియోగించినా కూడా, ఆ అప్పుకి ఒక పరిమితి ఉంటుంది. ఆ పరిధి దాటి అప్పు మనకి మోయలేని భారమవుతుంది. తాహతుకు మించి అప్పు తెచ్చుకుంటే, మళ్లీ మనం అప్పుల ఊబిలో కూరుకుపోతాం. బయటపడటం కష్టమవుతుంది. అలాంటి అప్పులు తీర్చటానికి ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది, లేదా దివాలా తీయాల్సి వస్తుంది. ఆర్థిక స్థిరత్వం, భారతదేశ పరపతి యూనియన్ ప్రభుత్వ బాధ్యతలని మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో విజ్ఞతతో ఆలోచించి నిర్ణయించారు. ప్రభుత్వాల చట్టబద్ధ బాధ్యతల పరిధిలో తాము సరైన విధానమని భావించిన రీతిలో ప్రజాధనాన్ని వినియోగించే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉంది. కానీ ఖజానా డబ్బును దుబారా చేయటం, ఇష్టారాజ్యంగా అప్పులు చేయటం రాష్ట్రాల హక్కుల్లో భాగం కాదు. ఎందుకంటే, ఏ రాష్ట్రం చర్యలైనా మొత్తం దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయి. ఆర్టికల్ 293, ఆర్టికల్ 360 లను జాగ్రత్తగా, ఉద్దేశపూర్వకంగా రాజ్యాంగంలో చేర్చారు. ఆర్థికంగా దేశం అవిభాజ్యమని, భారత్ లోని ఏ ప్రాంత ఆర్థిక స్థిరత్వానికి ముప్పు ఏర్పడినా మొత్తం దేశ ఆర్థిక స్థిరత్వానికి, మన బిడ్డల భవిష్యత్తుకి ప్రమాదంగా పరిణమిస్తుందని స్పష్టమైన అవగాహనతో మన జాతి నిర్మాతలు వ్యవహరించారు. దీన్ని విస్మరించి ఎడాపెడా అప్పులు చేసి, అందుకు తగ్గ ఆస్తుల్ని సమకూర్చకుండా వచ్చేతరం మీద రుణభారాన్ని పెడితే, మన బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతుందిబీ దేశం ప్రమాదంలో పడుతుంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.



**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి
పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి
స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.



సోనమ్ కపూర్ అద్భుతమైన చిత్రాలను చూడండి

# గోపీచంద్ లైన్ లో దెబ్బతిన్న డైరెక్టర్!



టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. వరుసగా సినిమాలు చేస్తున్నా.. అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదు. ఇటీవల భీమా మూవీతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఆ చిత్రం మిక్స్ డ్ టాక్ సంపాదించుకుంది. కానీ వసూళ్ల పరంగా పర్వాలేదనిపించింది. ఇప్పుడు తన ఆశలన్నీ శ్రీను వైట్లతో చేస్తున్న సినిమాపైనే పెట్టుకున్నారు. గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని ట్రై చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా.. గోపీచంద్ ను ఇంత వరకూ ఎన్నడూ చూడని అవతార్ లో శ్రీను వైట్ల చూపించబోతున్నారని టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాకు సహా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. గోపీచంద్, శ్రీను వైట్ల కాంబోలో సినిమా వస్తుండడంతో ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు గోపీచంద్ నెక్స్ట్ మూవీ అప్డేట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది.

జిల్ మూవీ కాంబో రిపీట్ అవ్వనున్నట్లు టాలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. 2015లో విడుదలైన జిల్ సినిమాకు డైరెక్టర్ రాధాకృష్ణ దర్శకత్వం వహించగా.. డీసెంట్ హిట్ అయింది. ఇప్పుడు ఆయనతోనే గోపీచంద్ నెక్స్ట్ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ ఈ సినిమాను నిర్మించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్ ను గోపీ చంద్ కు వినిపించగా ఆయన ఓకే చేసినట్లు టాక్. త్వరలోనే ఫైనల్ స్క్రిప్ట్ ను గోపీ చంద్ కు నెరేట్ చేయనున్నారట రాధాకృష్ణ. అంతా కుదిరితే ఈ ఏడాదే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని సమాచారం. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే గోపీచంద్ ఇప్పుడు ఈ ప్రాజెక్టుతో సాహసం చేస్తున్నారని సినీ ప్రియులు అంటున్నారు. ఎందుకంటే రాధాకృష్ణ చివరి మూవీ రాధేశ్యామ్ డిజాస్టర్ అయింది. ప్రభాస్ నటించిన ఈ సినిమాతో తీవ్రంగా నిరాశపరిచారు రాధాకృష్ణ. కొన్ని సాంగ్స్, విజువల్స్ తప్ప సినిమా ఎవరికీ పెద్దగా నచ్చలేదు. కమర్షియల్ గా కూడా వర్కౌట్ అవ్వలేదు. ఈ మూవీ తర్వాత కొత్త చిత్రం ప్రకటించని రాధాకృష్ణ.. ఇప్పుడు గోపీచంద్ తో సినిమా చేస్తున్నారు. అయితే గోపీ చంద్ మూవీతోనే డైరెక్టర్ గా మారిన రాధాకృష్ణ.. ఈ సినిమాతోనైనా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ కొడతారో లేదో చూడాలి.



ప్రెట్టీ పింక్ డ్రెస్‌లో హనీ రోజ్ అబ్బురపరుస్తుంది

# పూజా బేబ్ కి పుష్ప రాజ్ ఛాన్స్..?



టాలీవుడ్ లో మొన్నటిదాకా తిరుగులేని ఫాం కొనసాగించిన పూజా హెగ్డే సడెన్ గా ఆఫర్లు లేక ఖాళీ అయిపోయింది. తెలుగులో ఆఫర్ల కోసం ఎదురుచూస్తున్నా పూజాని కేర్ చేయట్లేదు దర్శక నిర్మాతలు. అయితే పూజా హెగ్డే మాత్రం ఎలాంటి అవకాశం వచ్చినా చేసేందుకు రెడీ అంటుంది. రెండు మూడు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తుండగా లేటెస్ట్ గా పుష్ప 2 లో కూడా పూజా హెగ్డే సర్ ప్రైజ్ ఉండబోతుందనే టాక్ మొదలైంది.

అల్లు అర్జున్ తో డీజే, అల వైకుంఠపురములో సినిమాల్లో నటించిన పూజా ఆ రెండు సినిమాలతో సూపర్ క్రేజ్ ఏర్పరచుకుంది. అయితే ఇప్పుడు టాలీవుడ్ లో అవకాశాలు లేని టైం లో మరోసారి అమ్మడికి ఛాన్స్ ఇచ్చి లిఫ్ట్ ఇవ్వాలని చూస్తున్నాడు అల్లు అర్జున్. పుష్ప 1 లో సమంత చేసిన ఉ అంటావా సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. పుష్ప 2 లో కూడా ఆ మ్యాజిక్ రిపీట్ చేయాలని చూస్తున్నారు.

పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ కోసం దిశా పటాని, ఊర్వశి రౌతెలా, సమంత ఇలా చాలామంది పేర్లు వినిపించాయి ఇప్పుడు బుట్ట బొమ్మ పూజా హెగ్డే పేరు కూడా చర్చల్లో ఉన్నట్టు తెలుస్తుంది. సుకుమార్ డైరెక్ట్ చేసిన రంగస్థలం సినిమాలో పూజా బేబి స్పెషల్ సాంగ్ చేసింది. సో ఆ సెంటిమెంట్ ప్రకారంగా కూడా సుకుమార్ పూజా హెగ్డేని పుష్ప 2 లో తీసుకునే అవకాశం ఉంది. ఇదే కాదు ఎన్.టి.ఆర్ దేవర లో కూడా పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేస్తుందని టాక్. పుష్ప 2 , దేవర స్పెషల్ సాంగ్స్ కన్ ఫర్మ్ అయితే మాత్రం పూజా హెగ్డే తెలుగులో మళ్లీ ఫాం లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది.అయితే ఎవరు చేసినా సరే పుష్ప 1 లో ఉ అంటావా సాంగ్ తో సమంత చేసిన రేంజ్ లో చేస్తారా అని ఆడియన్స్ డౌట్ పడుతున్నారు. పుష్ప 1 బ్లాక్ బస్టర్ అవ్వడంలో సమంత చేసిన ఈ సాంగ్ కూడా ఒక రీజన్ గా నిలిచింది. పుష్ప 2 లో అన్ని అంశాలతో పాటుగా స్పెషల్ సాంగ్ గురించి కూడా ఆడియన్స్ లో విపరీతమైన బజ్ ఏర్పడింది. అందులో ఎవరు నటిస్తారో కానీ ఆ సాంగ్ మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. పుష్ప 2 సినిమా ఆగష్టు 15 న రిలీజ్ లాక్ చేశారు. సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. పుష్ప 2 పై ఉన్న అంచనాల మేరకు నార్త్ సైడ్ లో అదిరిపోయే బిజినెస్ చేస్తుంది.